## ఖమ్మం ఎంపీగా

## రేపు 500 కార్లతో హైదరాబాద్‌కు పయనం

# నందిని దరఖాస్తు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని శుక్రవారం గాంధీభవన్‌లో తన దరఖాస్తును సమర్పించారు. మల్లు నందిని తరపున గాంధీభవన్ అధికారులకు మల్లు నందిని తరపున ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ నామినేషన్‌ను సమర్పించారు. డిసిసి అధ్యక్షుడిగా ఉన్న పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ స్వయంగా మల్లు నందిని తరపున అప్లికేషన్ అందజేయడం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చర్చానియాంశమైంది. గురువారం మంచి రోజు కావడంతో ముందుగా దరఖాస్తుకు ప్రత్యేకంగా పూజలు చేయించి తన అనుచరులతో ని అప్లికేషన్ ను గాంధీభవన్ అధికారులకు అందజేశారు. ఇదిలా ఉండగా రేపు (మూడో తారీకు) దాదాపు 500 కార్లతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి బయలుదేరి హైదరాబాదులోని గాంధీభవన్ కి చేరుకొని మల్లు నందిని స్వయంగా మరో సెట్ అప్లికేషన్ ను గాంధీభవన్ అధికారులకు ఇవ్వనున్నట్లు



సమాచారం. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ స్వయంగా మల్లు నందిని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ అప్లికేషన్ గాంధీభవన్ అధికారులకు ఇవ్వడంతో దాదాపు మల్లు నందునికి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ టికెట్ వస్తుందని ఉమ్మడి జిల్లాలో చర్చ జరుగుతోంది.

### బీఫాం వస్తే గెలుపు ఖాయమనే..

ఇటీవల తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదింట తొమ్మిది స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోవడం, ప్రధానంగా ఖమ్మం పార్లమెంటు పరిధిలోని సత్తుపల్లి, వైరా, మధిర, పాలేరు, కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వారు బలపరిచిన సీపీఐ అభ్యర్థులు గెలుచుకోవడంతో ఖమ్మం ఎంపీ స్థానంలో మరోసారి కాంగ్రెస్ గెలుచుకుంటుందనే సంకేతాలు అందుతున్నాయి. ఖమ్మం ఎంపీ పరిధిలోని అన్ని స్థానాలు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భారీ తేడాతో గెలుచుకోవడం, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మంచి రోజులు ఉండటంతో కాంగ్రెస్ తరపున బీఫాం తెచ్చుకుంటే ఇక గెలుపు ఖాయమనే భావనతో ఖమ్మం ఎంపీ టికెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారే చేస్తున్నారు. ముఖ్యంగా గల్లీ నుండి ఢిల్లీ పెద్దల వరకూ అత్యంత విశ్వాసపాత్రునిగా ఉన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తన సతీమణిని ఈ సారి పార్లమెంటు బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. ఈక్రమంలోనే ఇప్పటికే మల్లు నందిని పలుమార్లు తాను ఖమ్మం ఎంపీగా పోటీచేస్తానని ప్రకటించడం రాష్ట్రంలోనే చర్చానియాంశమైంది. పలు మార్లు ప్రకటించడమే కాకుండా అందరికన్నా ముందుగా దూకుడుగా తన నామినేషన్‌ను గాంధీ భవన్ పెద్దలకు పంపారు.

### సోనియా పోటీ చేస్తారా..?

ఇటీవల కాలంలో ఖమ్మం ఎంపీగా ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ పోటీచేస్తారనీ, అందుకు తాము ఆహ్వాని స్తున్నామని తెలంగాణ కాంగ్రెస్ పెద్దలు ప్రకటించారు. దక్షిణ భారతదేశంలో సోనియా బరిలో ఉంటారనీ, అదికూడా తెలంగాణలోని ఖమ్మం నుండి పోటీలో ఉంటారని పలు మార్లు చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో సోనియా గాంధీ ఒక వేళ ఇక్కడ పోటీకి ఆసక్తి చూపకపోతే రెండో స్థానంలో తనకు అవకాశం వస్తుందని నందిని నమ్మకంతో ఉన్నారు.

### హాట్ సీట్‌గా ఖమ్మం ఎంపీ

గతంలో ఎన్నడూ లేనంతగా ఈ సారి ఖమ్మం ఎంపీ సీటు చాలా హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఎంపీగా పోటీచేసేందుకు కేంద్ర మాజీ మంత్రి, మాజీ ఖమ్మం ఎంపీ రేణుకా చౌదరి తాను పోటీలో ఉన్నాననీ, తనకు మాత్రమే ఖమ్మం ఎంపీగా పోటీచేసే అర్హత ఉందని ప్రకటించుకున్నారు.



తా జా గా గురువారం మల్లు నందినితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీహెచ్ కూడా తనకు ఖమ్మం ఎంపీగా పోటీచేసేందుకు అవకాశం కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. వీరుగా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి కూడా ఖమ్మం ఎంపీగా పోటీచేసేందకు ఆసక్తిగా ఉన్నారు. వీరు గాక వీవీసీ అధినేత, వ్యాపారవేత్త వంకాయలపాటి రజేంద్ర ప్రసాద్ కూడా తనకు టికెట్ దక్కాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా ఖమ్మం ఎంపీసీటు తెలంగాణ రాష్ట్రంలోనే హాట్ సీట్‌గా మారిందన్న చర్చ జరుగుతోంది.

